ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -18౦5 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 29 ఏప్రిల్ 2025

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న

# ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



శ్రీనగర్,**ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో మిగతాది 2లో...



# అమరావతి చట్టబద్ధత

## రాజధానిగా పార్లమెంటులో చట్టం చేయిస్తా

**అమరావతి రాజధాని పనులు మే 2న ప్రధాని మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభం**

**అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు సన్నాహాలు**

**ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీలు అమరావతికి రాబోతున్నాయని వెల్లడి.**

**రైతులకు అండగా ఉంటామని, కొందరిని దత్తత తీసుకోవాలని విట్ ఛాన్సలర్‌కు విజ్ఞప్తి.**

అమరావతి**ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి** అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా చూడాలంటే ఫేజ్-2 భూసమీకరణ తప్పనిసరి అని ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని రైతులకు తెలిపారు. సోమవారం సాయంత్రం రాజధాని రైతులు, రైతుకూలీలతో ఉండవల్లి నివాసంలో చంద్రబాబు సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాజధాని అభివృద్ధిపై రైతుల అపోహలకు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రాజధాని అవసరాలకు అదనంగా భూమిని సమీకరించాల్సి ఉంటుందని వివరించారు. "గతంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 5 వేల ఎకరాలు భూసేకరణ చేస్తే అంత ఎందుకని చాలా మంది ప్రశ్నించారు. ముందుచూపుతో అంత భూమి సేకరించబట్టే నేడు అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు పెద్ద పెద్ద హొటళ్లు, మాల్స్ వచ్చి అక్కడ భారీ ఎత్తున ఆర్థిక కార్యకలాపాలు పెరిగాయి. అక్కడ చుట్టుపక్కల భూముల ధరలూ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం కలిగేలా ఏ కార్యక్రమం.. నిర్ణయం ఉండదు." అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే.. అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఇక్కడ 'క్వాంటమ్ వ్యాలీ' ఏర్పాటుకు కూడా పునాది వేస్తున్నామని వెల్లడించారు.
మిగతాది 2లో...

## ఓటీటీలు, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్... కేంద్రానికి

# సుప్రీం నోటీసులు




**ఓటీటీ, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టులో విచారణ**

**నియంత్రణ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ**

**కేంద్ర ప్రభుత్వం, పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారీ**

**ఇలాంటి కంటెంట్‌తో మనసులు కలుషితమవుతాయని, నేరాలు పెరుగుతాయని కోర్టు ఆందోళన**

**కొన్ని నిబంధనలున్నాయని, మరిన్ని తెస్తామని కేంద్రం తరపున ఎస్జీ వెల్లడి**

2లో

# రాజ్యసభ అభ్యర్థిగా పాకా

- ఖరారు చేసిన బిజెపి అధిష్టానం
- విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి ఉప ఎన్నిక
- మంగళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల దాఖలుకు తుది గడువు
- ప్రస్తుతం ఏపీ బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఉన్న పాకా సత్యనారాయణ
- పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నా... అధిష్టానం ఆయన వైపే మొగ్గు



2లో

# ఆపోక్స్ పై మంత్రి వర్గ ఉపసంఘం

## సభ్యులుగా నారాయణ, లోకేశ్, పయ్యావుల

అమరావతి, **ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి**



ఆంధ్రప్రదేశ్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్(ఆపోక్స)పై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకునే ప్రస్తుత వ్యవస్థపై సమీక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉపసంఘంలో మున్సిపల్ మంత్రి నారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు. ప్రస్తుత వ్యవస్థ కంటే మరింత జవాబుదారీగా, సమర్థవంతంగా, పారదర్శకంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకాలు, వారి సంక్షేమాన్ని ఎలా పెంపొందించాలన్న దానిపై నివేదిక ఇవ్వనుంది.

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి

0 జిల్లాలకు డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ల నియామకం

రారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



# పద్మ అవార్డుల ప్రధానం

## - రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

న్యూఢిల్లీ,**ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. మిగతా 2లో...

# ఖజానా ఖాళీ చేసి నిందలు

**ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి**

**కేసీఆర్ ప్రసంగం అక్కసుతో ఉందని, స్పష్టత లోపించిందని విమర్శ**

**రాహుల్ గాంధీతో తనకు గ్యాప్ లేదని స్పష్టం చేసిన రేవంత్**

**మావోయిస్టులతో చర్చలకు శాంతి కమిటీ ఏర్పాటుపై జానారెడ్డితో సీఎం భేటీ**

**ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి**
బీఆర్ఎస్ ఎల్కతుర్తిలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ప్రసంగం పూర్తిగా అక్కసుతో నిండి ఉందని, ఆయన మాటల్లో స్పష్టత కొరవడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు.రాష్ట్ర ఖజానాను కేసీఆర్ పూర్తిగా ఖాళీ చేసి, ఇప్పుడు ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారుమిగతాది 2లో...



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి..

## ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**అమరావతి,ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి**
ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను.. మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. టమోటా పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాల్లో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత రెండవ విడత మొత్%శీ% రూ. 9.76 కోట్లు విడుదల చేయాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఆరు నెలల్లోపు మొత్తం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడానికి మిగిలిన గ్రాంట్ మొత్తం రూ. 34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోటా పంటను అత్యధికంగా సాగు చేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. టమోటా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడం ద్వారా పంట కోత తర్వాత నష్టం



జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతానికి ఈ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు.
ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీఎంకేఎస్‌వై స్కీమ్స్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునే వారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా నేరుగా అప్లై చేసుకునేలా ఏపీకి వెసులుబాటు కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఇప్పుడున్న ప్రక్రియ పెట్టుబడుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడానికి ఒక అడ్డంకిగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడే ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి ఐఐటీలో ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద రూ. 2.67 కోట్ల గ్రాంట్‌తో స్థాపించిన ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబందించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

(మొదటి పేజి తరువాయి)
ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.
భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# అమరావతి అన్‌స్టాపబుల్

(మొదటి పేజి తరువాయి)
"కృష్ణానదిపై మరో మూడు, నాలుగు వారధులు వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్లు వస్తాయి. దీనివల్ల ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించడం వల్ల పెద్ద ఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసమీకరణ కారణంగా ఈ ప్రాంతంలో భూముల ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దు. అంతర్జాతీయ విమానాశ్రయం వస్తేనే అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుంది. లేని పక్షంలో మున్సిపాలిటీగానే మిగిలిపోతుంది. మీకు అమరావతిని మున్సిపాలిటీగా చూడాలని ఉందా లేక అంతర్జాతీయ నగరంగా చూడాలని ఉందా? అమరావతి రాజధానిని విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు తీసుకెళుతున్నాం. ప్రధాని మోదీ మే 2న అమరావతి వస్తున్నారు. అమరావతి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. ప్రధాని సభకు బంధుమిత్ర సపరివారంగా రావాలి."
"రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నాం. ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారు. దేవతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2 తర్వాత రాజధాని నిర్మాణం వేగవంతమవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లను కూడా అభివృద్ధి చేస్తాం." అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.
రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా స్మారకచిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా, అందుకు సీఎం అంగీకరించారు. శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాల్లేని వారికి పట్టాలివ్వాలని రైతులు కోరగా ఈ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. అమరావతి ఏకైక రాజధానిగా పార్లమెంటులో చట్టం చేయాలని రాజధాని రైతులు కోరగా సీఎం తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. గత 10 ఏళ్లలో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నందునే ఆ ప్రతిపాదన చేయలేకపోయామన్నారు. రైతుల ప్లాట్లకు రుణాలు ఇవ్వడం లేదని ఓ రైతు సీఎంకి ఫిర్యాదు చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. వెంటనే బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. రాజధాని రైతులకు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిపై నమ్మకం కలిగించేందుకే తాను కూడా ఇక్కడే స్థలం కొని ఇల్లు కట్టుకుంటున్నానని సీఎం తెలిపారు. అనంతరం రాజధాని రైతులు మాట్లాడుతూ.. తమకు ఎలాంటి సమస్యలు లేవని, కేవలం కొన్ని అపోహలు మాత్రమే ఉన్నాయని, వాటిని ముఖ్యమంత్రి తొలగించారని అన్నారు. సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

### ఓటీటీలు, సోషల్ మీడియాలో
# అశ్లీల కంటెంట్... కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,,ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి**
ఓటీటీ వేదికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌ను నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు సోమవారం నోటీసులు జారీ చేసింది.
జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఓటీటీ, సోషల్ మీడియాలో లైంగికంగా అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించేందుకు, కట్టడి చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించాలని, ఇందుకోసం ఒక జాతీయ కంటెంట్ నియంత్రణ అథారిటీని ఏర్పాటు చేయాలని ఐదుగురు పిటిషనర్లు తమ వ్యాజ్యంలో కోర్టును అభ్యర్థించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.
విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ తరహా కంటెంట్ నియంత్రణకు సంబంధించి ఇప్పటికే కొన్ని నిబంధనలు అమల్లో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని కఠిన నిబంధనలను అమలు చేస్తామని ఆయన ధర్మాసనానికి తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి అభ్యంతరకరమైన కంటెంట్ వల్ల కేవలం పిల్లలు, యువత మాత్రమే కాకుండా పెద్దల ఆలోచనలు కూడా కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది సమాజంలో వికృత పోకడలకు, అసహజ లైంగిక ధోరణులకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొంది. తద్వారా దేశంలో నేరాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. అయితే, విచారణ సమయంలో పిటిషనర్లు పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాలకు సంబంధించిన అంశాన్ని లేవనెత్తారని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రస్తావించారు. ఇప్పటికే న్యాయస్థానాలు పరిపాలన, కార్యనిర్వాహక విషయాల్లో జోక్యం చేసుకుంటున్నాయనే ఆరోపణలు తమపై వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో, తదుపరి విచారణలో కేంద్రం, సంబంధిత సంస్థలు తమ స్పందనను తెలియజేయాల్సి ఉంటుంది.

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి

**అమరావతి,ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి**
రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 10 జిల్లాలకు సంబంధించి జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఛైర్మన్ల నియామకాలను ఖరారు చేశారు.

**వివిధ జిల్లాల డీసీసీబీ ఛైర్మన్లుగా నియమితులైన వారు:**
శ్రీకాకుళం: శివల సూర్యనారాయణ
విజయనగరం: కిమిడి నాగార్జున
విశాఖపట్నం: కోన తాతారావు
గుంటూరు: మాకినేని మల్లికార్జునరావు
కృష్ణా: నెట్టెం రఘురాం
నెల్లూరు: ధనుంజయ రెడ్డి
చిత్తూరు: అమ్మస రాజశేఖర్ రెడ్డి
అనంతపురం: కేశవ రెడ్డి
కర్నూలు: డి. విష్ణువర్ధన్ రెడ్డి
కడప: సూర్యనారాయణ రెడ్డి

**వివిధ జిల్లాల డీసీఎంఎస్ ఛైర్మన్లుగా నియమితులైన వారు:**
శ్రీకాకుళం: చౌదరి అవినాష్
విశాఖపట్నం: కోట్ని బాలాజీ
విజయనగరం: గొంప కృష్ణ
గుంటూరు: వర్తనం హరిబాబు
కృష్ణా: బండి రామకృష్ణ
నెల్లూరు: జి. నాగేశ్వరరావు
చిత్తూరు: సుబ్రహ్మణ్యం నాయుడు
అనంతపురం: నెట్టెం వెంకటేశ్వరులు
కర్నూలు: నాగేశ్వర యాదవ్
కడప: ఎర్రగొండ్ల జయప్రకాశ్
ఈ నియామకాలతో కీలకమైన సహకార రంగ సంస్థలకు కొత్త అధిపతులు వచ్చినట్లయింది. ప్రభుత్వం త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పోస్టులను కూడా భర్తీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఎన్‌డిఎ రాజ్యసభ అభ్యర్థిగా పాకా

## ఖరారు చేసిన బిజెపి అధిష్టానం

**అమరావతి,ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి** ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. మందకృష్ణ పేరు ఖరారు అవుతుందన్న ఊహాగానాలకు తెరదించారు. ఎన్డీయే అభ్యర్థిగా పాకా వెంకటసత్యనారాయణను అధిష్ఠానం ప్రకటించింది. ఆయన ప్రస్తుతం ఏపీ భాజపా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. మరో రెండేళ్ల పదవీ కాలం ఉన్న నేపథ్యంలో ఉపఎన్నికకు ఎన్నికల సంఘం ఇటీ-వల నోటిఫికేషన్ విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ గడువు ముగియనున్న నేపథ్యంలో.. భాజపా ఏపీ కోర్ కమిటీ- సమావేశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి యూరప్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. పాకా వెంకటసత్యనారాయణవైపు మొగ్గు చూపిన పార్టీ అధిష్ఠానం ..ఆయన్ని అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

# పద్మ అవార్డుల ప్రధానం

(మొదటి పేజి తరువాయి)
భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

# ఖజానా ఖాళీ చేసి నిందలు

(మొదటి పేజి తరువాయి)
. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య దూరం పెరిగిందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. రాహుల్ గాంధీతో తనకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని స్పష్టం చేశారు.అవసరాలకు అనుగుణంగా కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని మార్చుకుంటున్నారని విమర్శించారు. దేశానికి దివంగత ప్రధాని ఇందిరా గాంధీ లాంటి నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డితో సమావేశమయ్యారు. ఈ భేటీ సందర్భంగా పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, రాష్ట్రంలో మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు వీలుగా ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై పార్టీలో తదుపరి చర్చల బాధ్యతను జానారెడ్డి, మరో సీనియర్ నేత కె. కేశవరావు చూస్తారని చెప్పారు.ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని, వారు వెళితేనే పథకాలు ప్రజల్లోకి వెళతాయని అన్నారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని అన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని హెచ్చరించారు.

# జెత్వానీ ఎవరో తెలీదు

**కుక్కల విద్యాసాగర్ కూడా నాకు తెలియదు**
**నేను జిల్లా అధికారిని కాదు..**
**దర్యాప్తు అధికారిని అంతకన్నా కాదు**
**సీఐడీ ప్రశ్నలకు పీఎస్ఆర్ జవాబులు**
**విచారణకు సహకరించని సీనియర్ ఐపీఎస్**
**నేటితో పోలీసు కస్టడీ పూర్తి**



**అమరావతి,ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి**
'నేను జిల్లా అధికారిని కాదు.. ఏ కేసులోనూ దర్యాప్తు అధికారిని అంతకన్నా కాదు.. నాకేమీ తెలియదు..' సీఐడీ విచారణలో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన సమాధానాలివి. ముంబై నటి కాదంబరి జెత్వానీ గానీ, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ గానీ తనకు తెలియదని చెప్పారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేత ధోరణిలో జవాబులిచ్చినట్లు తెలిసింది. జెత్వానీని వేధింపులకు గురిచేసిన కేసులో విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పీఎసఆర్(ఏ-2)ను మూడ్రోజులు కస్టడీలో విచారించేందుకు కోర్టు అనుమతించగా.. తొలిరోజు ఆదివారం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించినప్పుడు బీపీ ఎక్కువగా ఉండడంతో సీఐడీ అధికారులు ఆయన్ను తిరిగి జైలులోనే అప్పగించారు. సోమవారం ఉదయం జైలు నుంచి ముందుగా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చేసిన పరీక్షల్లో బీపీ 160/95గా ఉండడంతో విచారణకు తీసుకెళ్లారు. కానూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో సాయంత్రం 5 గంటల వరకు విచారించారు. దర్యాప్తు అధికారి (ఆర్‌ఐవో) ప్రసాద్ ఆధ్వర్యంలో రెండు బృందాలు ఆయన్ను ప్రశ్నించాయి. మొత్తం 82 ప్రశ్నలు సంధించాయి. జెత్వానీపై కేసు నమోదు చేయాలని ఎవరు ఆదేశించారని అడుగగా.. అసలామె ఎవరో తనకు తెలియదని పీఎసఆర్ బదులిచ్చారు. కుక్కల విద్యాసాగర్ ఎవరి ద్వారా కలిశారని అడుగగా.. ఆయన కూడా తనకు తెలియదని చెప్పారు. స్వాధీనం చేసుకున్న ఫోన్‌ను చూపించి అది ఎవరిదని ప్రశ్నిస్తే.. తనదేనని అంగీకరించారు.
ఉపయోగించిన సిమ్ నంబర్‌ను ప్రస్తావించగా.. అది కూడా తనదేనని చెప్పారు. జెత్వానీపై కేసు నమోదు చేయడానికి ముందు జగన్ నివాసాని(సీఎంవో)కి వెళ్లారు కదా అని అడుగగా.. వెళ్తే వెళ్లి ఉండవచ్చని దాటవేశారు. కోర్టు ఇచ్చిన మూడ్రోజుల కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. చివరిరోజు సీఐడీ మరో 80 ప్రశ్నలు సిద్ధం చేసినట్లు సమాచారం. విచారణ అనంతరం పీఎసఆర్‌ను జైలుకు తరలిస్తారు.

## ఇండియన్ మెడికల్ పార్లమెంటేరియన్స్ ఫోరమ్

# జాయింట్ కన్వీనర్ గా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 28: ఇండియన్ మెడికల్ పార్లమెంటేరియన్స్ ఫోరమ్ జాయింట్ కన్వీనర్ గా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని భారత ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ఇండియన్ మెడికల్ పార్లమెంటరియన్స్ ఫోరమ్ చైరఫర్సన్ జగత్ ప్రకాష్ నడ్డా ( జె పి నడ్డా) ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

గౌరవప్రదమైన పార్లమెంట్ సభ్యులకు భారతదేశంలో ప్రజారోగ్య సమస్యలను పరిష్కరించడంలో అచంచలమైన అంకితభావం, విశేషమైన సహకారాన్ని అందించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. 2006లో ప్రారంభమైనప్పటి నుండి, ఐఎంపీఎఫ్ మన దేశం యొక్క ఆరోగ్య సంరక్షణ ల్యాండ్‌స్కేప్‌లో కీలకమైన శక్తిగా ఉద్భవించిందని, శాసన ప్రక్రియలో వైద్య నైపుణ్యాన్ని సజావుగా ఏకీకృతం చేసిందని.

అందరికీ ఆరోగ్యం కోసం ఐ ఎం పి ఎఫ్ ఒక స్థిరమైన న్యాయవాది. పార్లమెంటు ఉభయ సభలకు చెందిన వైద్య నిపుణులతో కూడిన ఫోరమ్ యొక్క ప్రత్యేక కూర్పు, క్లిష్టమైన ఆరోగ్య సమస్యలపై ప్రజలకు, పార్లమెంటుకు మధ్య ఉన్న అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వీలు కల్పిస్తుందన్నారు. మన పౌరుల అవసరాలు, ఆందోళనలు ప్రజారోగ్య విధానాలలో తగినంతగా ప్రతిబింబించేలా చేయడంలో ఈ పాత్ర కీలకమని, సార్వత్రిక ఆరోగ్య కవరేజీని ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ అసమానతలను పరిష్కరించడం, పాలనను మెరుగుపరచడం కోసం ఐ ఎం పి ఎఫ్ యొక్క తిరుగులేని నిబద్ధత అభినందనీయమన్నారు. సభ్యుల సామూహిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, ఫోరమ్ ఆరోగ్య ఫలితాలలో అసమానతలను తగ్గించడానికి దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండే సమానమైన ఆరోగ్య సంరక్షణ సేవలను నిర్ధారించడానికి స్థిరంగా కృషి చేసిందని,

ఐఎంపీఎఫ్ లో ఇటీవలి నాయకత్వ పరివర్తన, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ అనిల్ బోండే చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడాన్ని గమనించడానికి నేను ప్రత్యేకంగా సంతోషిస్తున్నానన్నారు. డాక్టర్ బోండే అంకితభావం ఫోరమ్ కార్యకలాపాలలో చురుకైన ప్రమేయం అతన్ని ఐఎంపీఎఫ్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఆదర్శవంతమైన నాయకుడిగా చేసిందని. ఆయన మార్గదర్శకత్వంలో, మన దేశానికి ప్రయోజనం చేకూర్చే ఆరోగ్య విధానాలు, చట్టాలను రూపొందించడంలో ఐఎంపీఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె పి నడ్డా అన్నారు. ఐఎంపీఎఫ్ యొక్క అన్ని కార్యక్రమాలకు నా క్రియాశీల మద్దతు ఇస్తున్నానని. అందరం కలిసి, ఆరోగ్యకరమైన మరింత సమానమైన భారతదేశం కోసం పని చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గా నాకు అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు.

## కలెక్టరేట్ కు రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లు.

**-జిల్లా కలెక్టర్ కు అందజేసిన కెనరా బ్యాంక్ అధికారులు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 28:** కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కెనరా బ్యాంక్ అధికారుల బృందం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారికి ప్రజల సౌకర్యార్థం రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లు అందజేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లకు ప్రజల సౌకర్యార్థం రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లను కర్నూలు లీడ్ డిస్టిక్ మేనేజర్ రామచంద్ర, నంద్యాల కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ లు సుబోధ్, టి. అనంత్, రాకేష్ రంజన్, కర్నూల్ బ్రాంచ్ డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్, నంద్యాల మెయిన్ బ్రాంచ్ ఆఫీసర్ శివశంకర్ తదితరులు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కెనరా బ్యాంక్ అధికారుల బృందం జిల్లా కేంద్రానికి పరికరాలు అందజేయడం సంతోషదాయకమని కోరుకుంటూ కెనరా బ్యాంక్ అధికారులకు అభినందనలు తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా కలెక్టరేట్ లోని విజిటర్స్ లాబిన్ లో ప్రజలకు వేసవి తాపాన్ని తగ్గించేందుకు ఒక టవర్ ఏసితో సాధారణ ఎసిని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే పిజిఆర్ఎస్ హాలులో 5 వాటర్ డిస్పెన్సర్లను అర్జీదారుల దాహార్తిని తీర్చేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, సెక్షన్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ కబంధ హస్తాల నుంచి కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకులు విజ్ఞప్తి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**



వ్యవసాయ శాఖ కబంధ హస్తల నుంచి ఉద్యానశాఖను కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాబ్ చార్ట్ ప్రకారం మాత్రమే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని, కార్యాచరణంలో బాగంగా సోమవారం నిరసన తెలియజేస్తూ జిల్లాలోని గ్రామ ఉద్యాన సహాయకులు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజుకు వినతి పత్రం అందుచేశారు. వ్యవసాయ శాఖ సామాజిక మాధ్యమాల నుంచి వైదొలగడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ జేఏసీ సమావేశంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ పేరుకు తాము ఉద్యాన సహాయకులమైనప్పటికీ తమపై పెత్తనమంతా వ్యవసాయ శాఖ అధికారులేదనన్నారు. తమకు వ్యవసాయ శాఖ పనులను అప్పగించడంతో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోతున్నామని తెలిపారు. ఆరేళ్లుగా ఎటువంటి పదోన్నతులు, బదిలీలు లేవని, అధిక ఒత్తిడికి గురవుతూ ఉద్యాన సహాయకుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ప్రభుత్వనికి తమ గోడును వినపించుకున్నామన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉద్యాన సహాయకులను మాతృశాఖలో విలీనం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

## మైనార్టీ రుణాలను ముస్లింలందరూ సద్వినియోగం చేసుకోవాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**



నంద్యాలలోని పద్మావతి నగర్ లో ఆంధ్ర రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ కార్యాలయంలో మైనారిటీస్ రుణాలు విడుదల చేసిన సందర్భంగా అందరూ సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీస్ రుణాలు కొరకు ఆయన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మైనార్టీస్ లకు ఆర్థిక అభ్యున్నతి కోసం ఇంతకు మునుపు ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 173 కోట్ల 55 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన పేదరికం నుంచి ధనవంతుడిగా ఎలా మారాలి రాష్ట్రంలో పేదరికం ఉండకుండా ప్రతి ఒక్కరికి సంపద ఎలా కల్పించాలి అందరిని సరైన దారిలో నడిపించాలని అనుకునే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఇందులో స్వయం ఉపాధి పథకాల కోసం సబ్సిడీ రూపంలో 152 కోట్ల 50 లక్షలు రూపాయలు 19,790 మంది మైనారిటీస్లకు కేటాయించడం జరిగిందని తెలిపారు.

వివిధ రకాల ఉపాధి మరియు శిక్షణ కార్యక్రమాల కోసం 21 కోట్ల ఏడు లక్షల రూపాయలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించడం జరిగిందని తెలియజేశారు.

గతంలో మైనార్టీస్లకు జరిగినటువంటి రుణాలు కొరకు లబ్ధిదారుడి 10% వాటా ఉండడం జరిగింది. కానీ ఇప్పుడు వర్గములపై ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో లబ్ధిదారుడి వాటా లేకుండా ఆర్థిక రుణ సహాయం చేయుటకు జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ హత్య హేయమైన చర్య.

**-నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ పుల్లయ్య**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీనారాయణ దారుణ హత్యకు గురి కావడం పట్ల నంద్యాల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఇన్చార్జి సిహెచ్ పుల్లయ్య తీవ్రంగా ఖండించారుప్రయాణిస్తున్న కారును టిప్పర్‌తో ఢీ కొట్టి హత్య చేయడం హేయమైన చర్య అని. ఇది పిరికి పందుల దుష్చర్యలకు పరాకాష్ట అని విమర్శించారు. ఈ దారుణ మారణ ఘాతుకానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని నంద్యాల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా డిమాండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ పరిపాలనలో రోజు ఓ మర్డర్ జరుగుతున్నాయని రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని చాకలి పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి ఇటువంటి దారుణ మారణ హోమాలు చోటుచేసుకోకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి.

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య పిలుపు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 28:**




నంద్యాల జిల్లాలో అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అన్ని కార్మికుల అడ్డాల్లో 139వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఎర్రజెండాను ఎగరేయాలి కార్మిక ప్రదర్శనలు,,సభలు,జరిపి పాలకుల అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలపైన కార్మికులందరూ కదిలి కార్పొరేట్ సంస్థల గుండెలు అదిరేలా కార్మిక శక్తి చూపించాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమన శ్రీనివాసులు,, డి.శ్రీనివాసులు మెడికల్ రంగం నాయకురాలు సుశీలమ్మ ట్రాలి ఆటో యూనియన్ నాయకులు రమణారెడ్డి, సిద్దయ్య కార్మికులకు స్థానిక సిపిఐ కార్యాలయం నందు ప్రెస్ మీట్ లో తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు హాస్పటల్, మున్సిపల్ వివిధ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు స్కీం వర్కర్స్ ఐనా ఆశ,,అంగన్వాడి,మధ్యాహ్న భోజన పథకం,స్కూల్ ఆయా స్వీపర్స్, డైలీ వేజెస్ వర్కర్స్ కు కనీస వేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే అసంఘటితనంగా కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్స్,,వ్యవసాయ కార్మికులు అనేక రంగాల్లో పనిచేస్తున్న అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. నంద్యాల జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వర్కర్స్ కు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు ఫ్యాక్టరీలో అన్ని విభాగాల్లో 75% స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విజయ పాల డైరీలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించి తొలగించిన కార్మికులను ఉద్యోగం లోనికి తీసుకోవాలని వర్కర్స్ అందరిని రెగ్యులర్ చేయాలని అన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ఎస్పీవై రెడ్డి ఆగ్రో కెమికల్ లిక్కర్ ఫ్యాక్టరీ నందు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రైవేటు స్కూళ్లు కాలేజీలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగ కార్మికులు అందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. మే డే స్ఫూర్తితో పైన కనబరిచిన కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఎర్రజెండా కార్మికులకు అండగా సమరశీల పోరాటాలకు భవిష్యత్తులో కార్యక్రమాలు రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**






ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ఫిర్యాదుదారుడు ,ఫిర్యాదుల పరిష్కారం కొరకు మొదటగా సంబంధిత శాఖను బ్యాంకును సంప్రదించాలి. ఫిర్యాదును, సంబంధిత శాఖ 30 రోజుల వ్యవధిలోగా పరిష్కరించని పక్షములో బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ సంప్రదించవచ్చు. నంద్యాల జిల్లా పాణ్యం కమ్యూనిటీ మేనేజ్ ట్రైనింగ్ సెంటర్ నందు ,28 ఏప్రిల్ న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో, డి ఈ ఏ ఫండ్ స్కీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఏ ఎల్ ప్రసాద్ ఏ.పి.ఎం. పాణ్యం ఏపీజీబీ ఆఫీస్ నాగరాజ్ రిసోర్స్ పర్సన్ కొమ్ముపాలెం శ్రీనివాస్ ,ఏపీజీబీ రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ కే. ఆర్. లక్ష్మన్న, పాల్గొన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ, పొదుపు ప్రాముఖ్యత ,జీవిత అవసరాలైన ఆహారం ,దుస్తులు, మందులు కోసం, వృత్తిపరమైన ట్రాక్టర్, వ్యవసాయ పనిముట్లు, వ్యాపారం కోసం, ముందుగా ఊహించిన పిల్లల చదువు, గృహ నిర్మాణం కోసం ,భవిష్యత్ అవసరాలైన పొదుపు చేసుకోవాలని ,ఖాతాదారులకు తెలియజేశారు .రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్, కె.ఆర్. లక్ష్మణ్, మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ,ప్రభుత్వాలు మహిళా, సాధికారత కోసం అనేక స్కీములు, ఇన్సూరెన్స్ పాలసీలను, ప్రవేశపెట్టాయని, రెండు మూడు ఖాతాలు పెట్టుకొని నష్టపోకుండా, ఒకే ఖాతాను ఉండేలాగా చూసుకోవాలి, బ్యాంకుల ద్వారా ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే, బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ దృష్టికి తీసుకెళ్లాలని ,ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు ఉందని గుర్తు చేశారు. బ్యాంకులు ఖాతాదారుల సమస్యలను ఫిర్యాదులను సక్రమంగా సత్వరంగా పరిష్కరించడానికి నిర్దిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అన్ని బ్యాంకు శాఖలందు కంప్లైంట్ రిజిస్టర్ అందుబాటులో ఉంచాలి. ఫిర్యాదుదారునికి తగిన రసీదు ఇవ్వాలి ,సమస్య పరిష్కారానికి గరిష్ట గడువును నిర్ణయించుకోవాలి, ఫిర్యాదు స్వీకరించి పరిష్కరించే అధికారి పేరు, అడ్రస్సు, ఫోన్ నెంబర్, ఈమెయిల్ మొదలగు వివరాలను బ్యాంకు శాఖలో ప్రదర్శించాలి బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ స్కీం 2006 ప్రకారం నియమించిన నోడల్ అధికారి వివరాలను మరి బ్యాంకు ప్రధాన కార్యాలయం ప్రాంతీయ కార్యాలయంలో సంప్రదించవలసిన అధికారుల వివరాలను సైతం, బ్యాంకు శాఖ దగ్గర మరియు వెబ్ సైట్ యందు ప్రదర్శించారు. ఖాతాదారులు తమ సమస్యల పరిష్కారం కోసం బ్యాంకు అధికారులకు. ఫిర్యాదు చేసే హక్కును కలిగి ఉంటారు. ఇక్కడ సమస్య పరిష్కారం కానిచో బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ దృష్టికి తీసుకొని వెళ్లి హక్కును కలిగి ఉంటారు. బ్యాంకు సేవలోపాలను వినియోగదారుల ,కోర్టులోను ,జిల్లా ఫోరం ,స్టేట్ కమిషన్,ఆర్థిక నేషనల్ కమిషన్ల ద్వారా కూడా పరిష్కరించుకోవచ్చు, రాష్ట్ర డిపాజిటర్ల ప్రయోజన పరిరక్షణ చట్టం .ద్వారా కూడా పరిష్కారాలు పొందవచ్చు కస్టమర్ ఫిర్యాదులు ఆర్బిఐ కి వ్యతిరేకంగా రిజర్వ్ బ్యాంక్ యొక్క ఏ విభాగంపై అయినా, సి .ఈ .పి. సెల్లుకు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదుదారులు ,మీ పేరు, చిరునామా, ఫిర్యాదు ఎవరిమీద, ఎందుకు ?వంటి పూర్తి సమాచారం పత్ర మద్యతో సమర్పించవచ్చు. పరిష్కారం కొరకు బ్యాంకు వ్యవహారాల సంబంధించిన ఫిర్యాదుల లేదా మోసాలు మీ బ్యాంక్ ను సంప్రదించండి .బ్రాంచ్ మేనేజర్ ని కలవండి. బ్యాంకు నుంచి నెలలోపు సమాధానం రాకపోతే, ఫిర్యాదు బాక్సులు తిరస్కరిస్తే, ఫిర్యాదుదారునికి సమాధానం సంతృప్తిగా అనిపించకపోతే, బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ సంప్రదించాలి .ఆన్లైన్లో దరఖాస్తు చేయండి .రాతపూర్వకంగా దరఖాస్తు చేయండి. వాణిజ్య బ్యాంకులు ప్రాంతీయ బ్యాంకులు సహకార బ్యాంకులో ప్రైవేటు బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులు లోని బ్యాంకింగ్ సేవ లోపాలపై బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ కు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుదారుడు, ఫిర్యాదుల పరిష్కారం కొరకు, మొదటగా సంబంధిత శాఖను, బ్యాంకులు సంప్రదించాలి , సదరి ఫిర్యాదును సంబంధిత శాఖ 30 రోజుల వ్యవధిలోగా, పరిష్కరించని పక్షంలో, లేదా పరిష్కారం సంతృప్తికరంగా లేకపోయినా ఫిర్యాదుదారుడు పూర్తి వివరాలతో మద్దతు పత్రాలతో దిగువ తెలిపిన చిరునామా వద్ద గల సంబంధిత బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ సంప్రదించవచ్చు,. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ కొరకు బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ కార్యాలయం భారతీయ రిజర్వ్ బ్యాంక్ సైఫాబాద్, హైదరాబాద్, ఫిర్యాదుని పంపవచ్చు, రిజర్వ్ బ్యాంక్ కస్టమర్ ఫిర్యాదుల ప్రక్రియను సులభతరం చేయడానికి ఫిర్యాదుల నిర్వహణ వ్యవస్థ అనే ఆన్లైన్ పోర్టర్ను ప్రారంభించింది. ఫిర్యాదుల నిర్వహణ వ్యవస్థ లో ఫిర్యాదులు చేయడానికి ,ట్రాక్ చేయడానికి, ఆపిల్ చేయడానికి అవకాశం ఉంటుంది.

# డాక్టర్ రవికృష్ణ ను సత్కరించిన నంద్యాల ఐఎంఏ వైద్యులు.

**-డాక్టర్ రవి కృష్ణ సాంస్కృతిక, సామాజిక సేవలు ప్రశంసనీయం. -నంద్యాలకు గర్వకారణం డాక్టర్ రవి కృష్ణ: ఐఎంఏ, నంద్యాల.**



కందుకూరి రాష్ట్రస్థాయి రంగస్థల పురస్కార గ్రహీత డాక్టర్ రవి కృష్ణ ను సత్కరిస్తున్న ఐఎంఏ నంద్యాల వైద్యులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:** ఏప్రిల్ 16వ తేదీ, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో నిర్వహించిన తెలుగు నాటక రంగ దినోత్సవంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల లక్ష రూపాయల నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను ఐఎంఏ, నంద్యాల తరపున పలువురు వైద్యులు శాలువలు, పూలమాలలు,జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ డాక్టర్ రవి కృష్ణ దర్శకత్వంలో కళారాధన సంస్థ ద్వారా సామాజిక చైతన్యం కలిగించే సాంఘిక నాటకాలు , పద్య పౌరాణిక నాటకాలు, బాలలలో సామాజిక స్పృహ పెంచడానికి బాలల నాటికలు అనేకం రూపొందించి రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాలలో, రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో వందలాది ప్రదర్శనలు చేసి నంద్యాల కళావైభవాన్ని రాష్ట్ర,దేశ వ్యాప్తంగా తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. నంద్యాలకు దాదాపు 20 నంది బహుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. 2017లో ఉగాది పురస్కారం, 2018లో కళా రత్న హంస పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కందుకూరి రంగస్థల రాష్ట్ర స్థాయి పురస్కారం అందించడం నంద్యాలకు గర్వకారణం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ కళారాధన సంస్థ 2000 సంవత్సరంలో ప్రారంభించబడిందని, 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని, రజతోత్సవ వేడుకల్ని సంవత్సరం పొడవునా నిర్వహించదలచామని తెలిపారు. కళారాధన కార్యక్రమాలకు గత పాతిక సంవత్సరాలుగా నంద్యాల వైద్యులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ వసుధారాణి, డాక్టర్ పనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ బచ్చు సత్యనారాయణ, డాక్టర్ ఓబులరెడ్డి,డాక్టర్ నాగమణి, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించు క్షేమంగా గమ్యం చేరు.

**-ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 28: వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేని పలువురికి జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహానానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓజోన్ పొరను రక్షించే భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది.

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 28:** ఓజోన్ పరిరక్షణ – ఓజోన్ పొరను రక్షించే భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాలను నియంత్రించి భూమ్మీద కాలుష్యం కారణంగా దెబ్బతింటున్న ఓజోన్ పొరను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. వివిధ కాలుష్యాల బారిన పడి ధరణీ మాత విలపిస్తోంది. ప్రతిదేశం ఓజోన్ పరిరక్షణకు, భూమాత పరిరక్షణకు తన వంతు ప్రయత్నాలను చిత్తశుద్ధితో చేయాలి. ఓజోన్ పొర భూమ్మీదికి వచ్చే అన్ని విశ్వ కిరణాలను అడ్డుకుని భూమిని పరిరక్షిస్తోంది. రసాయన కాలుష్యాల ప్రభావ ఫలితంగా ఓజోన్ పొరకు చిల్లు పడినట్లయితే సూర్యుడి నుంచి అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమ్మీదకు ప్రసరించి మానవజాతికి, సమస్త జీవజాతులకు ప్రమాదకరంగా మారుతాయని నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మానవాళికి, భూమికి రక్షణగా ఓజోన్ పొర ను చెప్పుకుంటాం. భూమి మీద నివశించే జీవకోటిని రక్షించేదిగా ఓజోన్ పొరకు ప్రాధాన్యత ఉన్నది. అయితే రోజు రోజుకు ఓజోన్ పొర దెబ్బతింటుంది. కావున ఓజోన్ పొరను కాపాడుకోవడం ప్రపంచ వ్యాప్తంగా అందరి భాధ్యత అని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ముఖ్యంగా ఓజోన్ పొరను నాశనం చేసె రసాయణాలు నియంత్రించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రంచాలి. ప్లాస్టిక్ ఉత్పత్తులను నియంత్రించాలి. ముఖ్యంగా శాస్త్రవేత్తలు సమాజంలో మేధావులు ప్రభుత్వాలు,అధికారులు, జర్నలిస్టులు, ప్రజాసంఘాలు,సామాజిక కార్యకర్తలు అందరు కలిసి ఓజోన్ పొరకు హానికలిగించే వస్తువులను ,రసాయనాలను వాడకుండా ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

**పోర్టు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు - మార్చి 2026 నాటికిపూర్తి చేసేలా లక్ష్యం**

**మచిలీపట్లనం పోర్టు పనులు పరిశీలించిన మంత్రులు**





మచిలీపట్నం,**ఆంధ్ర ప్రగతి ఏప్రిల్ 28:** గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హర్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హర్బర్ పనులను మంత్రులు బీసీ జనార్థన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల పురోగతిపై మేము ప్రతీ నెలా సమీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్‌ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు.

# శాంతి భద్రతలు క్షీణించాయి.

**-నంద్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:** రాష్ట్రం లో శాంతి భద్రతలు పూర్తి గా లోపించాయని నంద్యాల పీసీసీ డెలిగేట్ దాసరి చింతలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీ నారాయణ ను దారుణంగా హత్య చేయడాన్ని దాసరి చింతలయ్య తీవ్రం గా ఖండించారు. లక్ష్మినారాయణ ప్రయాణిస్తున్న కారు ను టిప్పర్ తో డీ కొట్టి దారుణం గా హత మార్చడం హేయ మైన చర్య గా పేర్కొన్నారు. ఇది పిరికి పందల దుచర్యలకు పరాకాష్ట గా అభివర్ణించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన హంతకులను తక్షణం అరెస్ట్ చేసి, జ్యుడిషియల్ విచారణ చేపట్టాలని దాసరి చింతలయ్య గారు డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం లో రోజు డబుల్ మర్డర్లు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం లేదనీ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తక్షణం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వీటిపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోమ్ శాఖ మంత్రులు దృష్టి సారించి మర్డర్ ల సంస్కృతినీ అరికట్టాలని డిమాండ్ చేశారు.

# తిరుమలలో చెప్పుల తిప్పలకు చెక్

**ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పులు భద్రం**

**టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి**



తిరుమల,**ఆంధ్ర ప్రగతి ఏప్రిల్ 28:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం. దీంతో.. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్‌లో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్‌లో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు. చెప్పులను ఆర్ఎఫ్ఐడి ఉన్న బ్యాగ్ లో వేసి ర్యాక్ నెంబర్ ఆధారంగా స్కాన్ చేసి భద్రపరుస్తారు. భక్తులు దర్శనం అయ్యాక తిరిగి వచ్చి స్లిప్ చూపిస్తే స్కాన్ చేసి కౌంటర్‌లో, ఏ వరుసలో ఏ ర్యాక్‌లో ఆనంబర్ గల చెప్పులు ఉన్నాయో ఈజీగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు సిబ్బంది. అటు భక్తులను, ఇటు టీటీడీ సిబ్బంది నుంచి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 98 శాతం మంది భక్తులు తమ చెప్పులను తిరిగి తీసుకువెళుతున్నామని చెప్పారు. దీంతో నూతన విధానం విజయవంతంగా అమలవుతోందని, మరో నాలుగు ప్రాంతాలలో ఇదే తరహాలో చెప్పుల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలిపారు.

## మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

# రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,**ఆంధ్ర ప్రగతి ఏప్రిల్ 28:**





వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్టు– సుప్రీంకోర్టు పేర్కొంది.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. మరోవైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సీఐడీ.. దీంతో, సీఐడీ దాఖలు చేసిన కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్ రెడ్డి తరఫు న్యాయవాది.. ఇక, లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ .. మిథున్ రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక్ సింఘ్వీ.. ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే.. మద్యం స్కామ్ కేసులో మిథున్ రెడ్డిని 8 గంటల పాటు– విచారించారు సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు.. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డి పాత్ర, అదాన్ డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై మిథున్ రెడ్డిని ప్రశ్నించినట్లు– సమాచారం.. అయితే, ఇదంతా ఓ కట్టు–కథ, గతంలో కూడా అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్ రెడ్డి.. గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు, ఏ ఒక్క ఆరోపణ కూడా ఇప్పటి వరకు ప్రూవ్ కాలేదన్నారు. తమ సొంత భూమిని అటవీభూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే.. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక, బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేమీ మాట్లాడలేనని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# 3 నెలలు 94 మ్యాచ్‌లు

## 2028 నుంచి ఐపీఎల్ విస్తరణ యోచన



న్యూఢిల్లీ: ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి లీగ్‌గా కొనసాగుతున్న ఐపీఎల్‌ను మరింతగా విస్తరించే దిశగా కసరత్తు జరుగుతోంది. దీనిలో భాగంగా మ్యాచ్‌ల సంఖ్య, టోర్నీ కాలపరిమితిని పెంచే అవకాశం ఉన్నట్టు సమాచారం. ప్రస్తుతం లీగ్‌లో 74 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అయితే 2028 నుంచి ఈ సంఖ్య 94కు పెంచి, మూడు మాసాలపాటు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధూమల్ పేర్కొన్నాడు. తాజా మీడియా హక్కుల కాలపరిమితి 2027 వరకు ఉంది. ఆ తర్వాతి ఏడాది నుంచి జరిగే సైకిల్‌తో ప్రారంభించి మరో 20 మ్యాచ్‌లను పెంచేందుకు అవకాశం ఉందని ధూమల్ అన్నాడు. 'ఇదే విషయమై ఐసీసీలో చర్చిస్తున్నాం. అలాగే బీసీసీఐలోనూ అంతర్గతంగా చర్చ జరుగుతోంది. ఈ ఏడాది మ్యాచ్‌లను పెంచే ఆలోచన చేయలేదు. కానీ సమీప భవిష్యత్‌లో నిర్ణయం తీసుకుంటాం' అని ధూమల్ వివరించాడు.

# పిల్లాడు పిడుగల్లే..

## 35 బంతుల్లో శతకంతో సూర్యవంశీ విధ్వంసం

**వైభవ్ సూర్యవంశీ**
**38 బంతుల్లో7 ఫోర్లు,**
**11 సిక్సర్లతో 101 పరుగులు**
**పిన్నవయసులో టీ20 సెంచరీ**
**ఐపీఎల్‌లో గేల్ తర్వాత వైభవే..**
**8 వికెట్ల తేడాతో గుజరాత్ చిత్తు**
**రాజస్థాన్ ప్లేఆఫ్స్ రేసులోనే..!**



జైపూర్: ఇంకా పాలబుగ్గల పసివాడే.. అయితేనేం అంతర్జాతీయస్థాయి బౌలర్లను చెడుగుడు ఆడేశాడు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. కలా.. నిజమా? అనే రీతిన సాగిన ఈ చిచ్చర పిడుగు బ్యాటింగ్ విన్యాసాలను కళ్లారా తిలకించాల్సిందే. గుజరాత్ బౌలర్లు ఇషాంత్, సిరాజ్, ప్రసిద్ధ్, రషీద్, సుందర్, కరీం జనత్ ఇలా ఏ ఒక్కరినీ వదలకుండా కేవలం 38 బంతుల్లోనే 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101 రన్స్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఔరా.. అనిపించాడు. టీ 20 ఫార్మాట్‌లో 14 ఏళ్ల 32 రోజుల పిన్నవయసులో సెంచరీ సాధించిన ఆటగాడయ్యాడు. అలాగే ఐపీఎల్‌లో గేల్ (30) తర్వాత తక్కువ (35) బంతుల్లో శతక బాదిన రెండో ప్లేయర్‌గా నిలిచాడు. ఐపీఎల్ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లో ఒకటిగా నిలిచిన వైభవ్ ఆటలో బౌండరీల రూపంలోనే 94 పరుగులు రావడం మరో విశేషం. అతడి ధాటికి వరుసగా ఐదు ఓటముల తర్వాత రాజస్థాన్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ మ్యాచ్‌లో ఓడితే ఆర్‌ఆర్ అధికారికంగా ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించేది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. గిల్ (84), బట్లర్ (50 నాటౌట్), సాయి సుదర్శన్ (39) రాణించారు. తీక్షణకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో రాజస్థాన్ 15.5 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగులు చేసి గెలిచింది. జైస్వాల్ (40 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 70 నాటౌట్), పరాగ్ (15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 నాటౌట్) వేగంగా ఆడారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా వైభవ్ నిలిచాడు.

**ఆది నుంచీ బాదుడే..:** ఈ పిచ్‌పై 210 పరుగుల ఛేదన కష్టమే అనుకున్న చోట.. రాజస్థాన్ స్కోరు ఆరంభం నుంచే రాకెట్ వేగంతో పోటీపడింది. ఓపెనర్లు వైభవ్, జైస్వాల్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ముఖ్యంగా వైభవ్ నాలుగో ఓవర్ నుంచి సాగించిన విధ్వంసం 12వ ఓవర్ వరకు నిరంతరాయంగా సాగింది. ఈ దశలో గుజరాత్ బౌలర్లు అతడికి బంతి వేసేందుకే జంకాల్సి వచ్చింది. ముందుగా ఇషాంత్‌ను లక్ష్యంగా చేసుకున్న తను 6,6,4,6,4తో 28 పరుగులు రాబట్టాడు. దీంతో జీటీ శిబిరం షాక్‌కు గురైంది. ఆ వెంటనే స్పిన్నర్ సుందర్‌ను దించగా అతడినీ వదలకుండా 4,6,6,4తో 21 రన్స్ రాబట్టడమే కాకుండా 17 బంతుల్లోనే ఫిఫ్టీని కూడా పూర్తి చేశాడు. అటు పవర్‌ప్లేలో ఆర్‌ఆర్ 87 పరుగులతో నిలిచింది. ఐపీఎల్‌లో ఈ జట్టుకిదే అత్యధికం. ఎనిమిదో ఓవర్‌లోనే స్కోరు వంద దాటేసింది. ఇక తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడిన పేసర్ కరీమ్‌కు వైభవ్ పీడకలే మిగిల్చాడు. అతడి మొదటి ఓవర్‌లోనే ఏ బంతినీ వదలకుండా 6,4,6,4,4,6తో 30 పరుగులు రాబట్టడంతో స్టేడియం హోరెత్తిపోయింది. అప్పటికి 94 పరుగులతో ఉన్న వైభవ్ రషీద్ ఓవర్‌లో భారీ సిక్సర్‌తోనే సెంచరీ పూర్తి చేయడం అబ్బురపరిచింది. చివరికి 12వ ఓవర్‌లో పేసర్ ప్రసిద్ధ్ అవుట్ చేయడంతో వైభవ్ అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. అయితే అప్పటికే తొలి వికెట్‌కు 166 పరుగులు జత చేరడం విశేషం. ఆ తర్వాత రాణా (4) వికెట్ పడినా జైస్వాల్‌కు జత కలిసిన పరాగ్ సైతం వేగం కనబర్చాడు. దీంతో మరో 25 బంతులుండగానే ఈ భారీ ఛేదన పూర్తయ్యింది.

**టాపార్డర్ షో:** గుజరాత్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు గిల్, సాయి సుదర్శన్ మరోసారి మెరిశారు. ఇరువురి క్యాచ్‌లను ఫీల్డర్లు వదిలేయడం కూడా వీరికి కలిసివచ్చింది. అలాగే వన్‌డౌన్‌లో బట్లర్ బాదుడుకు స్కోరు 200 దాటేసింది. పవర్‌ప్లేలో గిల్-సాయిల అడపాదడపా బౌండరీలతో స్కోరు 53 పరుగులకు చేరింది. ఆ తర్వాత స్పిన్నర్ హసరంగ పరుగులను కట్టడి చేసినా యుధ్‌వీర్ ఓవర్‌లో గిల్ 4,6తో 13 రన్స్ అందించాడు. అలాగే 29 బంతుల్లోనే ఫిఫ్టీని కూడా పూర్తి చేశాడు. అయితే 11వ ఓవర్‌లో సుదర్శన్‌ను తీక్షణ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 93 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం గిల్‌కు జతగా బట్లర్ చేరడంతో స్కోరు రాకెట్ వేగంతో వెళ్లింది. పొదుపుగా బౌలింగ్ వేస్తున్న హసరంగను బట్లర్ బాదేశాడు. అతడి చివరి ఓవర్‌లో 6,6,4,6తో ఏకంగా 24 పరుగులు రాబట్టాడు. రెండో వికెట్‌కు 38 బంతుల్లోనే 74 పరుగులు జత చేరాక గిల్‌ను సైతం తీక్షణ పెవిలియన్‌కు చేర్చాడు. అటు బట్లర్ మాత్రం తన జోరును సాగిస్తూ 18వ ఓవర్‌లో 6,6,4తో 19 రన్స్ అందించాడు. సుందర్ (13), తెవాటియా (9) త్వరగానే అవుటైనా.. చివరి ఓవర్‌లో 13 రన్స్ రావడంతో స్కోరు 200 దాటింది. అలాగే బట్లర్ 26 బంతుల్లోనే సీజన్‌లో నాలుగో అర్ధసెంచరీని పూర్తి చేశాడు.

# అభిషేక్ ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు



ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరబాద్ తరఫున ఆడుతోన్న అభిషేక్ శర్మ .. ఈ సారి చెప్పుకోదగ్గ ప్రదర్శన ఇంకా చేయలేదు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో 26.67 సగటుతో, 180.45 స్ట్రైక్ రేటుతో 240 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. అయితే సాధారణంగా అభిషేక్ శర్మ అనగానే టక్కున గుర్తొచ్చేది.. విధ్వంసకర బ్యాటింగ్. కానీ ఈ సారి మాత్రం అతడు ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు.తాజాగా చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన 43వ మ్యాచులో ఈ ఆల్ రౌండర్.. తన మాస్టర్ క్లాస్ ఫీల్డింగ్ ప్రదర్శనతో మ్యాచ్ గమనాన్నే మార్చేశాడు. ఏకంగా నాలుగు కీలక క్యాచులు పట్టుకుని, సీఎస్కేను 19.5 ఓవర్లలోనే 154 పరుగులకు కట్టడి చేయడంలో కీలకంగా వ్యవహరించాడు. అతడి ప్రదర్శన కేవలం సీఎస్కేను కట్టడి చేయడమే కాదు.. తప్పక గెలవాల్సిన మ్యాచును పూర్తిగా ఎస్ఆర్‌హెచ్ కంట్రోల్ లోకి తీసుకొచ్చాడు.ఈ మ్యాచులో షేక్ రషీద్, శివమ్ దూబె, దీపక్ హుడా, ధోనీ క్యాచులను పట్టుకున్నాడు అభిషేక్ శర్మ. స్లిప్, లాంగ్ ఆన్, పాయింట్, లాంగ్ ఆఫ్ పొజిషన్స్ లో నిలబడి ఈ క్యాచులను అందుకున్నాడు. తద్వారా ఐపీఎల్ లో సీఎస్కేపై అత్యధిక క్యాచులు అందుకున్న ఫీల్డర్ గా నిలిచాడు. మొత్తంగా ఈ ఐపీఎల్ సీజన్ లో 22 క్యాచులు పట్టుకోగా.. అందులో నాలుగు క్యాచులు సీఎస్కేతో తాజాగా జరిగిన ఈ మ్యాచులోనే అందుకోవడం విశేషం. ఐపీఎల్ లో అతడి మొత్తంగా క్యాచింగ్ ఎఫీషియన్సీ 71 శాతం ఉండగా, ఈ సీజన్ లో మాత్రమే 71.4 శాతం ఉండటం గమనార్హం.అంతకుముందు ఏబీ డివిలియర్స్ (దిల్లీ క్యాపిటల్స్, జొహాన్నెబర్గ్ 2009), ఆర్పీ సింగ్ (డీసీహెచ్, చెన్నై, 2010), ఏంజెలో మ్యాథ్యూస్ (పీడబ్ల్యూఐ, చెన్నై 2012), రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్, బెంగళూరు, 2012).. సీఎస్కేపై తలో మూడు క్యాచులు పట్టుకున్నారు.సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. అభిషేక్ శర్మ క్యాచులు గురించి మాట్లాడుతూ.. "అతడు తన క్యాచులతో మమ్మల్ని ఉత్తమ స్థానంలో ఉంచాడు. నిజంగా చెప్పాలంటే, అవి ఎంతో ఒత్తిడి క్యాచులు. కానీ అతడు ఎంతో జాగ్రత్తగా వాటిని ఒడిసిపట్టుకున్నాడు." అని అన్నాడు.



# అరవింద్‌కు రెండో స్థానం

వార్సా: గ్రాండ్ ప్రీ చెస్ ర్యాపిడ్ విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ అరవింద్ చిదంబరం రెండో స్థానంలో నిలిచాడు. సోమవారం జరిగిన ఆఖరి మూడు రౌండ్లలో రెండు నెగ్గిన అరవింద్.. ఓ గేమ్‌లో పరాజయం పాలయ్యాడు. దీంతో మొత్తం 9 రౌండ్ల నుంచి 11 పాయింట్లతో రెండో స్థానం దక్కించుకొన్నాడు. కాగా, వ్లాదిమిర్ ఫెడోసీవ్ (స్లొవేనియా) కూడా 11 పాయింట్లే సాధించినా.. మెరుగైన టైబ్రేక్ స్కోరుతో అగ్రస్థానాన్ని చేజిక్కించుకొన్నాడు. మరో భారత జీఎం ప్రజ్ఞానంద 10 పాయింట్లతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

# మనోళ్లు 21 మంది బాక్సింగ్ పసిడి పోరుకు



అమ్మాన్ (జోర్డాన్): జూనియర్ ఆసియా చాంపియన్‌షిప్సలో భారత బాక్సర్లు దుమ్ము రేపుతున్నారు. ఆరుగురు మహిళలు సహా మొత్తం ఏడుగురు బాక్సర్లు అండర్-17 ఫైనల్స్‌లో అడుగుపెట్టారు. ఈ చాంపియన్‌షిప్సలో భారత్ ఇప్పటికే 43 పతకాలు ఖాయం చేసుకోగా అండర్-15, అండర్-17 విభాగాలలో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం తలపడనున్నారు. అండర్-17 మహిళల కేటగిరీలో అహాన శర్మ (50కి.), ఖుషీచంద్ (44-46కి.), జనత్ (54కి.), సిమ్రన్‌జీత్ కౌర్ (60కి.), హరిస్కా (63కి.), అన్షిక (80ంకి.) ఫైనల్లో ప్రవేశించారు. పురుషుల అండర్- 17 కేటగిరీలో దేవాన్ష్ (80కి.) పసిడి పతక పోరుకు చేరాడు.

# నా కొడుకు జోలికొస్తే వదలను.. బుమ్రా భార్య వార్నింగ్

సెలెబ్రిటీల మీద ట్రోలింగ్ ఈ రోజుల్లో కామన్ అయిపోయింది. అయితే స్టార్ల కెరీర్ మీదే గాక వాళ్ల పర్సనల్ లైఫ్ పైన, అలాగే ఫ్యామిలీస్‌ను కూడా కొందరు టార్గెట్ చేసుకొని నెగెటివ్ కామెంట్స్ చేయడం పెరిగిపోతోంది. టీమిండియా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ఫ్యామిలీ కూడా ఇలాగే ట్రోలింగ్ బారిన పడింది. బుమ్రా-సంజనాల ముద్దుల తనయుడు అంగద్‌ను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో కొందరు భారీగా ట్రోల్ చేశారు. దీనిపై సంజన సీరియస్ అయింది. తన కొడుకు జోలికొస్తే ఊరుకోనని మాస్ వార్నింగ్ ఇచ్చింది. అసలు ఏమైందో ఇప్పుడు చూద్దాం..



లక్నో సూపర్ జెయింట్స్-ముంబై ఇండియన్స్ మధ్య వాంఖడే వేదికగా ఏప్రిల్ 27న మ్యాచ్ జరిగింది. ఇందులో 54 పరుగుల తేడాతో నెగ్గింది ముంబై. 4 వికెట్లు పడగొట్టిన బుమ్రా.. తన టీమ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ మ్యాచ్‌కు హాజరైన అతడి సతీమణి సంజన, కొడుకు అంగద్‌పై కెమెరాలు ఎక్కువగా ఫోకస్ చేశాయి. వాళ్లిద్దరి ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. అంగద్‌ను లక్ష్యంగా చేసుకొని కొందరు నెటిజన్స్ నెగెటివ్ కామెంట్స్, ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. దీంతో హర్ట్ అయిన సంజనా గణేషన్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ విషయంపై ఘాటుగా రియాక్ట్ అయింది. నా కొడుకు ఉన్నది మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేయడానికి కాదంటూ ట్రోలర్స్‌కు గట్టిగా ఇచ్చిపడేసింది బుమ్రా సతీమణి.

**మీకేం తెలుసు..**

అంగద్‌ను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు బుమ్రాతో కలసి తాను చాలా ప్రయత్నిస్తున్నానని సంజన తెలిపింది. సోషల్ మీడియా అంతా చెత్తతో నిండిపోయిందని సీరియస్ అయింది. కొడుకును తీసుకొని స్టేడియానికి వస్తే కెమెరాల ఫోకస్ తమ మీదే ఉంటుందని తెలుసునని.. కానీ బుమ్రాకు సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకోవాలని కోరింది. అంతేగానీ సోషల్ మీడియాలో వైరల్ కంటెంట్‌గా మారే ఉద్దేశం తమకు లేదని కుండబద్దలు కొట్టింది సంజన. అంగద్ గురించి కామెంట్స్ చేసేవారికి అతడి గురించి ఏమీ తెలియదని స్పష్టం చేసింది.



# బెల్లంకొండ మూవీ కిష్కింధపురి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపింయడం థ్రిల్లింగ్ వైబ్‌ని తిసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.

# రావిడపూడి-చిరు సినిమాపై భారీ అంచనాలు

## చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి



తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.

# డ్రాగన్ కయాదు కి బిగ్ ఛాన్స్

ఈ మధ్య కాలంలో తమిళ్‌తో పాటు తెలుగు ఇతర సౌత్ ఇండియన్ భాషల్లో ఎక్కువగా వినిపిస్తున్న హీరోయిన్స్ పేర్లలో కయాదు లోహర్ ఒకటి. ఈ అమ్మడు కన్నడ మూవీ ముగిల్పేటతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ తర్వాత మలయాళ సినిమా పతోన్పథం నూత్తండులో నటించింది. ఆ వెంటనే తెలుగు సినిమా అల్లూరి లో ఈమె నటించింది. కన్నడం, మలయాళం, తెలుగు సినిమాల తర్వాత ఈమెకు మరాఠీ సినిమాలో ఆఫర్ దక్కింది. 2023లో మరాఠి మూవీ ఐ ప్రేమ్ యు సినిమాలో నటించడం ద్వారా తమిళ్ మూవీ 'డ్రాగన్'లో ఛాన్స్ దక్కింది. ప్రదీప్ రంగనాథన్ కి జోడీగా కయాదు లోహర్ ఒక హీరోయిన్‌గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో ఆఫర్లు అడపా దక్కించుకుంటూ వచ్చిన కయాదు లోహర్ 'డ్రాగన్' సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. కోలీవుడ్‌లో ఏకంగా స్టార్ హీరో శింబు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఇప్పటికే ఈమె తమిళ్ మూవీ ఇదయం మురళి లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా ఇంకా విడుదల కాకుండానే తమిళ్ స్టార్ హీరో శింబుతో నటించేందుకు రెడీ అయింది. తాజాగా శింబు 49 చిత్ర యూనిట్ సభ్యులు కయాదు లోహర్ కు వెల్‌కమ్ చెబుతూ సోషల్ మీడియా ద్వారా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఈ అమ్మడి సొంతం అని డ్రాగన్ సినిమాతో నిరూపితం అయ్యింది.టాలీవుడ్‌లో ఈమె ఇప్పటికే అల్లూరి అనే సినిమాలో నటించింది. కానీ తెలుగులో గుర్తింపు దక్కలేదు. డ్రాగన్ సినిమా తెలుగు వర్షన్ కారణంగా ఈ అమ్మడికి గుర్తింపు దక్కింది. తెలుగులో ఈ అమ్మడికి ఇప్పటికే ఒకటి రెండు ఆఫర్లు వచ్చాయని, చర్చల దశలో ఉన్న ఆ సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అతి త్వరలోనే కయాదు లోహర్ తమిళ్, తెలుగు సినిమాల్లో మరింత బిజీ కావడం ఖాయం అంటూ సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కయాదు లోహర్ ఓకే చెప్పాలే కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆమె ఏడాదిలో అరడజను సినిమాలను చేయగలదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. కయాదు లోహర్ తన కెరీర్‌ను ఆభరణాల ప్రమోషన్‌తో ప్రారంభించింది. 2021లో టైమ్స్ ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో పాల్గొనడంతో కన్నడ సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఇప్పుడు తమిళనాట ప్రముఖ దర్శకుడు రామ్ కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న %బా=%49 చిత్రంలో నటించే అవకాశం దక్కడంతో ముందు ముందు ఈమె నుంచి మరిన్ని పెద్ద ప్రాజెక్ట్‌లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# అమెరికాలో కన్నప్ప ప్రచారం

## మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు



మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెడెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

# పూరి జగన్నాథ్-విజయ్ సేతుపతి సినిమాలో కన్నడ నటుడు దునియా విజయ్

ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్-ఇండియా చిత్రంలోకి కన్నడ నటుడు దునియా విజయ్ చేరారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ పూరి కనెక్ట్స్ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే ఈ సినిమాలో ప్రముఖ నటి టబు ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ కలిసి నిర్వహిస్తున్న పూరి కనెక్ట్స్ సంస్థ, తమ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ ప్రకటన చేసింది. "కర్ణాటక నుంచి దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాల్లోకి.. శాండల్‌వుడ్ డైనమో, నటుడు విజయ్ కుమార్ (దునియా విజయ్) గారికి చ%ూబతీఊూవ్ప్తబజూఫ్ప్రఅ% టీమ్ తరపున స్వాగతం. అందరినీ మంత్రముగ్ధుల్ని చేసే అద్భుతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు" అని నిర్మాణ సంస్థ తమ పోస్టులో పేర్కొంది.ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ సేతుపతి కథానాయకుడిగా నటిస్తుండగా, టబు ఒక ఆసక్తికరమైన పాత్రలో కనిపించనున్నారని సమాచారం. కథ, తన పాత్ర నచ్చడంతో టబు వెంటనే ఈ సినిమాకు అంగీకరించినట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఇప్పుడు దునియా విజయ్ కూడా భాగం కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.




# సమంత శుభం ట్రైలర్ విడుదల

హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.

